## ధరణిని తొలగిస్తే.. దళారులపాలే



లింగాలఘనపురం : వారసత్వ భూమిని రికార్డుల్లో నమోదు చేయాలంటే.. ఎనుకట చాలా ఆగమయ్యే వాళ్లం.. రిజిస్ట్రేషన్ కోసం జనగామకు వెళ్లాల్సి వచ్చేది. డాక్యుమెంట్ల తయారీకి.. భూమి విలువ తెలుసుకునేందుకు దళారులను ఆశ్రయించాల్సి వచ్చేది. ఇన్ని కష్టాలను ఎదుర్కొని రిజిస్ట్రేషన్ తంతు పూర్తవగానే.. తహసీల్ కార్యాలయం చుట్టూ.. వీఆర్ఏల చుట్టూ.. ఆర్ఐల చుట్టూ ప్రదక్షణ చేసి ఎంతో కొంత ముట్ట జెప్పితే తప్పా రికార్డుల్లోకి భూమి నమోదుకాకుండా పోయేది. మాకు వారసత్వంగా వస్తున్న 1.10 ఎకరం కోసం మీసేవలో దరఖాస్తు చేసుకున్నా.. వారు కేటాయించిన సమయంలో తహసీల్ కార్యాలయానికి వేళ్లా.. పది నిమిశాల్లో రిజిస్ట్రేషన్ చేసి, వెంటనే రికార్డుల్లో నమోదు చేసిండ్రు. నాలుగు రోజుల్లో పోస్టు ద్వారా పాస్ పుస్తకం వచ్చింది. ధరణి ఉండాల్సిందే.

**- లింగాల ఆదిత్య, రైతు, లింగాలఘనపురం**

## ధరణితోనే రైతుల భూములకు భద్రత



జఫర్‌గఢ్ : రైతుల భూములకు భద్రత కోసమే సీఎం కేసీఆర్ ధరణిని ఏర్పాటు చేసిండ్రు. ధరణితోనే అమాయకులైన రైతుల భూములకు భద్రత ఏర్పడ్డది. ధరణి ని తీసి వేసే కుట్ర కాంగ్రెస్ చేస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసి వేస్తామని ప్రచారం చేస్తున్నరు. ధరణితో వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోలు వ్యవహారాలు చక్కగా జరుగుతున్నయ్. ధరణి లేక పోతే రైతుల భూములను దళారులు, పైరవీ కారులు ఇష్టా రాజ్యంగా తప్పుడు రిజిష్ట్రేషన్లు చేయించే ప్రమాదముంది. ధరణి పోర్టల్‌తో రిజిష్ట్రేషన్లు, మ్యుటేషన్లు సక్రమంగా జరుగుతున్నయ్. భూముల అమ్మకాలు, కొనుగోలు వ్యవహారాల్లో దళారీల బెడద లేదు. ధరణిని కొనసాగించాలి, కాంగ్రెస్‌ను ఓడించాలి.

**- వజీరు రాజేశ్వర్‌రావు, సాగరం, జఫర్‌గఢ్ మండలం**





సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

## మహిళలు సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

లింగాలఘనపురం : మహిళలు సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు గుడి వంశీధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బండ్లగూడెంలో పీఎస్ఆర్ (పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కుట్టుశిక్షణ బుధవారం నిర్వహించిన కార్యక్రమంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఈ శిక్షణతో పాటు, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్‌ను కూడా పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించనుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కుట్టు మిషన్లను పంపిణీ చేయలేక పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటం విజయకుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు దూసరి గణపతి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కుంటి పెదనర్సయ్య, చిన్న నర్సయ్య, వట్టిపెల్లి సంపత్, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

## ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటున్న 571 మంది ఓటర్లు



ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధుడు బుచ్చయ్య

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 22 : ముప్పై తారీఖు ఎప్పుడు వస్తుందో, తమ ఓటు ను ఎప్పుడు వినియోగించుకుందామని ఓటర్లు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. కానీ, ఇప్పటికే వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వాసం రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గంలో 80 ఏళ్లు దాటిన వారు 352 మంది, నడవలేని దివ్యాంగులు 219 మంది ఉన్నారని, వీరందరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. మా ఎన్నికల అధికారులు వారి ఇంటివద్దకు పోయి బ్యాలెట్ పత్రాలపై తమ ఓటు హక్కును వినియోగించుకునేలా మంగళవారం నుంచి చర్యలు తీసుకోవడం జరిగిదన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోని 571 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మొత్తం 9 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందిని, రోజుకు సుమారు 25 నుంచి 30 వరకు వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని రామ్మూర్తి తెలిపారు. ఇంటివద్ద నిర్వహించే ఓటింగ్‌ను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రవిశ్ గుప్తా పర్యవేక్షిస్తున్నారని ఎన్నికల అధికారి తెలిపారు.

### ఒకరిపై కేసు..

రఘునాథపల్లి, నవంబర్ 22: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మద్యం విక్రయించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయడంతో పాటు రూ. లక్ష జరిమానా విధించినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. మండలంలోని కంచనపల్లికి చెందిన అమృతం అంజయ్య నిబంధనలకు విరుద్దంగా మద్య విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు ఈనెల 14న టాస్క్‌పోర్స్ అధికారులు దాడులు నిర్వ హించగా అంజయ్య వద్ద రూ.4వేల విలువ గల మద్యం ఇంట్లో నిల్వచేసిన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ యుగేందర్ ముందు బైండోవర్ చేయగా, మద్యం విక్రయించను, ఒక్కవేళ విక్రయిస్తే తనపై రూ. లక్ష జరిమానా విధించండని చెప్పి వెళ్లిపోయాడు. మళ్లీ మద్యం విక్రయిండంతో పోలీసు గుర్తించి తహసీల్దార్ ముందు హాజరు పర్చగా రూ. లక్ష జరిమానా చెల్లించాలని, లేదా? జైలు శిక్షపడుతుందని తెలుపడంతో అంజయ్య జరిమానా చెల్లించాడు. నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# తండాలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- **తండాల సమగ్రాభివృద్ధికి నావంతు కృషి చేస్తా**
- **ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి , ఎమ్మెల్సీ శ్రీహరి**

జఫర్‌గఢ్, నవంబర్ 22 : తెలంగాణలోని గిరిజన లంబాడి తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి బుధవారం అన్నారు. మండలంలోని రేగడితండా శివారు కేజీతండా, టీబీతండా, దుర్గ్యాతండా శివారు కస్నాతండా, ఏబీతండా గ్రామాల్లో కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ మాతండాల్లో మా రాజ్యం నినాదాన్ని అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. సీఎం కేసీఆర్ తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు చేసినట్లు తెలిపారు. తండాల్లో ప్రధాన వృత్తి అయిన వ్యవసాయనికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ తనకు అవకాశం ఇచ్చారని, మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా తనను నిండు మనస్సుతో దీవించాలని శ్రీహరి అభ్యర్థించారు. నిండు మనస్సుతో ఆశీర్వదిస్తే గ్రామాలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

### ఘన స్వాగతం పలికిన తండావాసులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఆయా తండాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో కడియంకు స్వాగతం పలికి వీర తిలకం దిద్ది ఆశీర్వదించారు. కారు గుర్తుకే తమ ఓటు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు భూక్యా పార్వతీ, బానోత్ తుల సమ్మ, దేవీ, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, పెద్దిరెడ్డి, అయోధ్య, వెంకటస్వామి, మోహన్‌రావు, మండల నాయకులు రవీనాయక్, శంకర్, దేవేందర్, యాకూబ్, రఘునాయక్, ముజీబ్, మహిళలు హాజరయ్యారు.

### విపక్షాలకు దిమ్మతిరగాలి..

లింగాలఘనపురం: నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు లభించే ఓట్ల మెజార్టీ చూసి, విపక్షాలకు దిమ్మతిరగాలని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. లింగాలఘనపురం మండల టీడీపీ అధ్యక్షుడు నీలం భిక్షపతి ఆ పార్టీకి రాజీనామా చేసి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కడియం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ వారం రోజులే కీలకమన్నారు. విపక్షాలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నిస్తారన్నారు. వాటిని కార్యకర్తలు కంటి మీద కునుకు లేకుండా తిప్పి కొట్టాలన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, మాజీ జడ్పీటీసీ కిష్టయ్య, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు వీరన్న, నాయకులు కామిడి రమేశ్ పాల్గొన్నారు.

# కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి



చిల్పూరు : ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్

చిల్పూరు, నవంబర్ 22 : మండలంలోని కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాల చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి. గడప గడపకూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ క్లస్టర్‌ర్లు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, ఉద్దెమారి రాజ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, పల్లపు శ్రీనివాస్, రచ్చ రవీందర్, సర్పంచ్‌లు రజితారవీందర్, రవీందర్, ఎంపీటీసీ ఇల్లమ్మా ఎల్లయ్య, మాజీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేశ్, మార్కెట్ డైరెక్టర్ హరీశ్, బీఆర్ఎస్ నాయకులు తిరుపతి, వెలిశాల కనుక్య, ప్రకాశ్, నర్సింహులు, పోచయ్య, రాజబాబు, కిట్టయ్య, రాజయ్య, రాజయ్య, రవి, అశోక్ పాల్గొన్నారు.

### కడియం శ్రీహరికే తమ మద్దతు

చిల్పూరు : ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు.. బుధవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, పల్లగుట్ట గౌడ సంఘం అధ్యక్షుడు చిర్ర నాగరాజు ఆధ్వర్యంలో పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు కడియంకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు రాజుగౌడ్, ఉప్ప సర్పంచ్ శ్రీను, పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### మండల గౌడ సంఘాల మద్దతు కడియం శ్రీహరికే

చిల్పూరు : మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో చిల్పూరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅథితిగా జనగామ జిల్లా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం రాజుగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి చిల్పూరు మండలంలోని గ్రామల గౌడ సంఘం అధ్యక్షులు పూర్తి మద్దతును కడియం శ్రీహరికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ యాదగిరి, తాళ్లపల్లి జగన్నాథం, కనుకంటి రాజన్న, తాళ్లపల్లి బొందయ్య, చిర్ర నాగరాజు, తాళ్లపల్లి సమ్మయ్య, మాచర్ల శ్రీనివాస్, గట్టు చేరాలు, మాచర్ల స్వామి, సట్ల లింగయ్య, నారగోని శ్రీనివాస్, రాజు, రాములు, పొన్నం కుమార్, రంగు రమేశ్, ప్రవీణ్, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

### శ్రీహరిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు..

రఘునాథపల్లి నవంబర్ 22 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం హనుమకొండలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ పలువురు నాయకులతో కలిసి కడియంకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు మార్కట్ కమిటీ డైరెక్టర్స్, బీఆర్ఎస్ నాయకులు కలిసి కడియం గెలుపు కోసం పనిచేస్తామని కడియంకు హామీ ఇచ్చిన్నట్లు విజయ్ తెలిపారు. కడియంను కలిసిన వారిలో నూనెముంతల యాకస్వామి, మాల్ల రాజు, శివరాత్రి రాజు, శెవెల్లి మధు, బాల మల్లేశం, రవి, సృజన్‌కుమార్, బాలరాజు, రాజు పాల్గొన్నారు.



కడయంను సన్మానిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్